




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

గురువారం,

డిసెంబర్ 04 ,2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## పాలన బలోపేతం.. సమన్వయంతో అభివృద్ధి

- మినీ కలెక్టరేట్లుగా డీడీవో కార్యాలయాలు
- డీడీవోలకు కీలక బాధ్యతలు
- డీడీవో కార్యాలయాల సముదాయంలోకి డీఎల్‌పీవో, డ్వామా ఏపీడీ, ఇతర ఆఫీసులు
- నేడు చిత్తూరు నుంచి వర్చువల్‌గా ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం పవన్

2లో

## భూములు అమ్మకపోతే పూట గడవని పరిస్థితి..
## ఏకపక్షంగా జీవో తీసుకొచ్చారు: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి





- భూములు అమ్మకపోతే తెలంగాణ ప్రభుత్వానికి పూట గడవని పరిస్థితి ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు..

- పాలసీ పేరుతో మరో భూదందాకు తెరలేపారని,

- 9వేల ఎకరాలు అమ్మే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఏకపక్షంగా జీవో తీసుకొచ్చి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని..

- కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

భూములు అమ్మకపోతే తెలంగాణ ప్రభుత్వానికి పూట గడవని పరిస్థితి ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు.. పాలసీ పేరుతో మరో భూదందాకు తెరలేపారని, 9వేల ఎకరాలు అమ్మే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఏకపక్షంగా జీవో తీసుకొచ్చి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని.. కిషన్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఏర్పడినప్పుడు, మిగులు రాష్ట్రం.. నేడు, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దాదాపు రూ.10 లక్షల కోట్ల భారీ అప్పుల్లోకి కూరుకుపోయిందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు చెల్లించడానికి



## సుప్రీంలో మహిళా న్యాయవాది వీరంగం

- సీజేఐ ధర్మాసనం వారిస్తున్నా ససేమిరా
- తన కేసు వినాల్సిందేనని మంకుపట్టు
- బయటకు పంపిన మహిళా మార్షల్స్

## నేను బతికున్నంత వరకు, బెంగాల్‌ను బీజేపీ తాకలేదు..

- బెంగాల్‌ను స్వాధీనం చేసుకునేందుకు అమిత్ షా కుట్ర..
- నేను బతికున్నంత వరకు బెంగాల్‌ను బీజేపీ తాకలేదు..
- సర్ వ్యతిరేక బహిరంగ సభలో మమతా బెనర్జీ కామెంట్స్..

2లో






## పుతిన్ పర్యటనకు ఫుల్ సెక్యూరిటీ



- ఐదంచెల భద్రతా వ్యవస్థ
- పూర్తిగా ఏఐ ఆధారితమే
- స్నైపర్లు, డ్రోన్లు, జామర్లు
- రష్యన్ పీఎస్ఎస్ సిబ్బంది
- మన నేషనల్ గార్డ్ కమెండోలు
- మోదీతో రాత్రి విందు భోజనం
- రేపు రాష్ట్రపతిభవన్‌లో స్వాగతం
- మహాత్ముని సమాధి వద్ద నివాళులు

# త్వరలో 40 వేల ఉద్యోగాలు..

(మొదటి పేజీ తరువాయి)

కలిసి పనిచేసే వాడిని, మంచోడిని గ్రామ సర్పంచ్‌గా ఎన్నుకోవాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మద్యానికి ఆశపడో.. కాళ్లలో కట్టెలు పెట్టే వారిని ఎన్నుకుంటే మీ గ్రామ అభివృద్ధికి నిధులు రావన్నారు. కిరికిరి సర్పంచ్‌లు వస్తే ఐదేళ్ల కాలం వృథా అవుతుందని చెప్పారు. 'పొంకనాలు కొట్టే వాడిని సర్పంచ్‌గా ఎన్నుకోవద్దు. చిన్న తప్పులు చేస్తే అభివృద్ధి దెబ్బతింటుంది. కేంద్రంతో ఎన్ని వైరుధ్యాలున్నా కొట్లాడి నిధులు తెస్తాం. గ్రామాల అభివృద్ధికి న్యిధులు తెచ్చే బాధ్యత నేను తీసుకుంటా' అని చెప్పారు. మంచి ప్రభుత్వం ఉంటే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందో అలాగే ఓ మంచి వ్యక్తి గ్రామ సర్పంచ్‌గా ఉంటే ఆ గ్రామం అలా అభివృద్ధి చెందుతున్నారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఎస్సారెస్పీ ఎలా ఉందో?.. బీఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 'రూ.లక్ష కోట్లు పెట్టి కాళేశ్వరం కడితే కూలేశ్వరమైంది.. ఆనాడు ఎస్సారెస్పీని నెహ్రూ కడితే ఇప్పటికీ చెక్కు చెదరలేదదు. ఆనాడు కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే దేశానికి సేవలు అందిస్తున్నాయి. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నాగార్జున సాగర్, శ్రీరాంసాగర్, నెట్టెంపాడు, జూరాల ప్రాజెక్టులు నిర్మించింది కాబట్టే దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రంగా తెలంగాణ వృద్ధి చెందింది. వ్యవసాయం అంటే దండగ కాదు.. పండగ అని చేసి చూపించింది ప్రజా ప్రభుత్వమే' అని అన్నారు. విద్య, నీటిపారుదలపై తమ ప్రభుత్వం దృష్టి పెట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. వ్యవసాయం కోసం రూ1.04 లక్షల కోట్ల నిధులు ఖర్చు పెట్టామని, 25 లక్షల మంది రైతులకు రూ. 21,654 కోట్లను రుణ మాఫీ చేశామన్నారు. రాష్ట్రంలో 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. 'మహిళలకు ఫ్రీ బస్సేకాదు... మహిళా సంఘాలకు వెయ్యి బస్సులను ఇచ్చి ఓనర్లను చేశాం. బీఆర్ఎస్ పదేళ్లలో డబుల్ బెడ్ రూంలు ఇవ్వలేదు. పదేళ్లలో కాంగ్రెస్ 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కట్టించే దిశగా అడుగులు వేస్తున్నాం' అని రేవంత్ పేర్కొన్నారు. గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల నియోజకవర్గాల్లో దేవుళ్లు ఏమైనా పాలించారా?... హుస్నాబాద్‌ను ఎందుకు పట్టించుకోలేదు. గజ్వేల్, సిద్దిపేట నియోజకవర్గాల్లో రంగనాయకసాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్లు పూర్తవుతాయి. అదే హుస్నాబాద్‌లోని గండిపెల్లి, గౌరవెల్లి ప్రాజెక్టులు పూర్తికావు. కేసీఆర్‌కు ప్రచారం మొదలు పెట్టేందుకు సెంటిమెంట్‌గా హుస్నాబాద్ కావాలి.. న్యిధులు మాత్రం సున్నా' అని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. గత పాలకుల మాదిరిగా హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేయం... త్వరలో గౌరవెల్లిని పూర్తి చేసే బాధ్యతను తీసుకుంటానని ప్రకటించారు. 'ఐటీఐలు కాలం చెల్లిపోయిన శిక్షణలు ఇచ్చేవి. డీజిల్ మెకానిక్ రిపేర్ చేసే అంబాసిడర్ కార్లు షెడ్డుకు పోయాయి. నేర్చుకున్న విద్యార్థులు ఫాం హౌజ్‌లో ఉన్న కారు రిపేర్ చేయాలి. ఇప్పుడు ఆడీ, బెంజ్ కార్లు వచ్చాయి. అందుకే ఐటీఐ కాలేజీలన్నింటినీ ఏటీసీలుగా మార్చాం. ఏటీసీలో చేరే ప్రతీ విద్యార్థికి నెలనెలా రూ.2 వేలు ఇస్తున్నాం. నిరుద్యోగులను సాంకేతిక నిపుణులుగా తీర్చిదిద్దుతాం' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, శ్రీధర్ బాబు, లక్ష్మణ్ కుమార్, తుమ్మల నాగేశ్వర్ రావు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్‌లు పాల్గొన్నారు. కాగా, ఢిల్లీ పర్యటన నేపథ్యంలో సీఎం మధ్యాహ్నం ఒంటి గంటకు హాజరుకావాల్సి ఉండగా సాయంత్రం 5.30 గంటలకు సభావేదిక పైకి వచ్చారు. సీఎం ఆలస్యంగా రావడంతో కొంతమంది వెళ్లిపోయారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)

అటవీ ప్రాంతంలో మావోయిుస్టులు మెరుపుదాడికి (అంబుష్) దిగారు. పోలీసు బలగాలపై కాల్పులు జరపడంతో అప్రమత్తమైన పోలీసులు ఎదురుకాల్పులు జరిపారు. ఇప్పటివరకు 12 మంది మావోయిస్టుల మృతదేహాలను గుర్తించారు. అయితే వారు ఏయే ప్రాంతాలకు చెందిన వారనేది గుర్తించాల్సి ఉంది. బీజాపూర్ జిల్లాకు చెందిన ముగ్గురు జవాన్లు మోనూ వాడాది (హెడ్ కానిుస్టేబుల్), దుకారు గోండే, రమేష్ సోఢీ ఎదురుకాుల్పుల్లో మృతి చెందారు. సోమ్‌దేవ్ యాదవ్‌తో పాటు మరో జవాన్ గాయపడ్డారు. వీరిని బీజాపూర్ జిల్లా కేంద్రానికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఎదురు కాల్పుల్లో పలువురు మావోయిస్టులు తప్పించుకోగా కూంబింగ్ మరింత ముమ్మరం చేసినట్లు బస్తర్ ఐజీ తెలిపారు. సంఘటనా ప్రాంతం నుంచి ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ రైఫిల్, త్రీనాట్ త్రీ రైఫిల్, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

## పదవుల కోసం సిఫారసులతో పనిలేదు

(మొదటి పేజీ తరువాయి)

గత ఐదేళ్లలో జరిగిన భూ అవకతవకలను, ల్యాండ్ గోల్మాల్‌ను సరిదిద్దడంపై ప్రత్యేక దృష్టి సారించానని చంద్రబాబు తెలిపారు. తమకు నచ్చిన భూములు ఇవ్వని వారిని 22-ఏ జాబితాలో పెట్టి వేధించారని, వాటన్నింటినీ చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామని హామీ ఇచ్చారు. నాటి ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తూ ప్రజలు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని, పవన్ కల్యాణ్, బీజేపీతో కలిసి కూటమి ఏర్పడిందని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, దివ్యాంగులకు పెంచిన పింఛన్లు, దీపం-2.0 కింద మూడు ఉచిత సిలిండర్లు వంటి పథకాలను వివరించారు. సంక్రాంతి నాటికి రాష్ట్రంలోని రోడ్లపై ఒక్క గుంత కూడా లేకుండా చేస్తామని భరోసా ఇచ్చారు. వ్యవసాయమే రాష్ట్రానికి బలమని, పోలవరం పూర్తిచేసి, నదుల అనుసంధానం ద్వారా ప్రతి ఎకరాకు నీరందిస్తామని చెప్పారు. మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా రైతులు పంటల సరళిని మార్చుకోవాలని, అంతర పంటలపై దృష్టి సారించాలని సూచించారు. ఏపీ వ్యవసాయ ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ఆయన స్పష్టం చేశారు.

## ప్రతి అర్జీకి పరిష్కారం చూపించాల్సిందే..

ప్రతి అర్జీకి పరిష్కారం చూపించాల్సిందే అంటూ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు ఏపీ ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్.. ప్రజా సమస్యలకు పరిష్కారం చూపించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని గుర్తుచేశారు. ప్రతి అర్జీపై కృషి చేయడం వల్లే ఎక్కువ పౌరుల నుంచి అర్జీలు రావడం జరుగుతున్నట్టు చెప్పారు. సమస్యలను విభజించి, క్యాటగిరీల వారీగా పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నాము. గ్రీవెన్స్ వ్యవస్థను రొటీన్ ప్రక్రియగా కాకుండా, సమయస్పదంగా నిర్వహిస్తాం. ఇప్పటివరకు సుమారు 34,000 అర్జీలు పరిష్కరించాం. ప్రజా సమస్యలు త్వరగా పరిష్కరించే మెరుగైన వ్యవస్థను ప్రవేశపెట్టుతున్నాం.. రైతు సమస్యల విషయంలో మంత్రి కేశవ్ తెలిపారు.. మామిడి రైతుల నుంచి గిట్టుబాటు ధరలో కొనుగోలు చేశామని గుర్తుచేశారు మంత్రి పయ్యావుల.. బార్లీ, పొగాకు కొనుగోలు చేశామని.. ప్యాడీ కొనుగోలు కార్యక్రమం కొనసాగుతోందని వివరించారు.. తాజాగా మొక్కజొన్న సమస్యపై చర్యలు తీసుకుంటున్నాం.. అలాగే, అరటి కొనుగోలు మరియు మార్కెట్ అవకతవకలపై ప్రభుత్వం పర్యవేక్షణ చేస్తూ దృష్టి సారించిందని చెప్పారు

## హిల్ట్ పేరుతోరేవంత్ భూ దందా

న్యూఢిల్లీ, హైదరాబాద్ పారిశ్రామిక భూముల మార్పు (హిల్ట్) విధానం పేరుతో సీఎం రేవంత్ రెడ్డి భారీ భూదందాకు తెర తీశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పారిశ్రామికవేత్తల లబ్ధికే హిల్ట్ తీసుకొచ్చారన్నారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న 22 పారిశ్రామికవాడల్లోని సుమారు 9 వేల ఎకరాల భూములను వాణిజ్య జోన్లుగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో 27 తీసుకొచ్చిందని, ఇది అవినీతి జీవో అని విమర్శించారు. దీని వల్ల పారిశ్రామికవాడల్లోని లక్షలాది కార్మికుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రజల ప్రయోజనాల కన్నా సొంత ప్రయోజనాలే ముఖ్యమన్నట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బుధవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. హిల్ట్‌లో భారీ స్థాయిలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరగనుందని తెలంగాణ ప్రజలు భావిస్తున్నారని, ఆ విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని పదేళ్లలో బీఆర్ఎస్ రూ.10 లక్షల కోట్ల రుణాలతో అప్పుల కుప్పగా మారిస్తే.. రెండేళ్లుగా సీఎం రేవంత్ కూడా అదే దారిలో ప్రయాణిస్తున్నారని విమర్శించారు.

## సుప్రీంలో మహిళా న్యాయవాది వీరంగం



న్యూఢిల్లీ: ప్రధాన న్యాయమూర్తి కొలువుదీరిన సుప్రీంకోర్టులో బుధవారం ఒక మహిళా న్యాయవాది తీవ్ర రసాభాస సృష్టించడంతో, ఆమెను కోర్టు మార్షల్స్ బయటకు తీసుకెళ్లాల్సి వచ్చింది. ధర్మాసనం వారిస్తున్నా.. ఆ న్యాయవాది పదేపదే జాబితాలో లేని ఒక కేసును ప్రస్తావించి, విచారణకు అంతరాయం కలిగించారు. జాబితాలో లేని అంశంపై పట్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ ఎన్.కె.సింగ్‌లతో కూడిన ధర్మాసనం ముందు, ఆ మహిళా న్యాయవాది జాబితాలో లేని ఒక అంశాన్ని నోటిమాటగా ప్రస్తావించినప్పుడు ఈ సంఘటన జరిగింది. తొలుత ఆ మహిళా న్యాయవాది మాట్లాడుతూ, ముంబైలో ఉన్నప్పుడు తన స్నేహితురాలు ఢిల్లీలోని ఒక గెస్ట్ హౌస్‌లో హత్యకు గురయ్యారని చెప్పారు. మొదట్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి నిరాకరించిన పోలీసు అధికారిని, ఇప్పుడు అదే కేసులో దర్యాప్తు అధికారిగా నియమించారని ఆరోపించారు.

**డిప్రెషన్‌లో ఉన్నాను.. వినాల్సిందే**

నిర్ణీత విధానంలో పిటిషన్ దాఖలు చేయాలని ప్రధాన న్యాయమూర్తి ఆమెకు సూచించగా, ఆమె 'నేను డిప్రెషన్‌లో ఉన్నాను, కచ్చితంగా దాఖలు చేస్తాను'.. అన్నారు. కానీ అక్కడి నుంచి వెళ్లడానికి నిరాకరించారు. కేసు దాఖలుకు ఆమెకు సహాయం చేయాలని అక్కడే ఉన్న ఒక న్యాయవాదికి ధర్మాసనం సూచించి తదుపరి కేసును పిలిచింది. అయినప్పటికీ, ఆ మహిళా న్యాయవాది తన వాదనతో పట్టుబట్టారు.

**నన్ను తాకొద్దు..**

కోర్టులో ఆమె బిగ్గరగా అరుస్తుండటంతో పరిస్థితి చేయిదాటింది. దీంతో మహిళా కోర్టు మార్షల్స్ ఆమెను బయటకు తీసుకెళ్లడానికి ప్రయత్నించగా, 'గౌరవంగా ప్రవర్తించండి, నన్ను తాకవద్దు'.. అని ఆమె మరింత పెద్దగా అరుస్తూ ప్రతిఘటించారు. జస్టిస్ భూయాన్ సహా తోటి న్యాయవాది ఒకరు.. కోర్టు మర్యాదలు పాటించాలని సలహా ఇచ్చినా, ఆమె మొండిగా వ్యవహరించారు. తన భద్రతకు సంబంధించిన ఈ అంశాన్ని కోర్టుకు చెప్పాల్సిందేనని ఆమె పట్టుబట్టారు. ఆమె పెద్దగా అరుస్తుండటంతో.. కోర్టు కార్యకలాపాల ఆన్‌లైన్ ప్రత్యక్ష ప్రసారం ఆడియో వినిపించకుండా చర్యలు తీసుకున్నారు. కాసేపయ్యాక ఎట్టకేలకు ఆమెను కోర్టు గది నుండి బయటకు పంపించారు.

## నేను బతికున్నంత వరకు, బెంగాల్‌ను బీజేపీ తాకలేదు..



పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేసేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా "తెలివైన కుట్ర"కు తెర తీశారని, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై సీఎం మమతా బెనర్జీ ఆరోపణలు చేశారు. ఇలాంటి ప్రయత్నాలు విజయవంతం కావని ఆమె హెచ్చరించారు. మాల్దా జిల్లాలో సర్ వ్యతిరేక బహిరంగ సభలో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఓటర్ల జాబితా ప్రక్రియ నిర్వహించడం ద్వారా బీజేపీ తన సమాధిని తానే తవ్వుకుంటోందని అన్నారు. బీజేపీ బెంగాల్‌ను స్వాధీనం చేసుకోలేదని, బెంగాల్ ప్రజలు ఆ పార్టీకి ఎప్పుడూ మద్దతు ఇవ్వరని, బెంగాల్ బీహార్ కన్నా భిన్నమని మమతా అన్నారు. తాము సర్‌ను వ్యతిరేకించడం లేదంటూనే, ఎన్నికల సమయంలో ఎందుకు చేపట్టారని ప్రశ్నించారు. బెంగాల్‌లో సర్ కారణంగా 39 మంది ప్రాణాలు కోల్పోయారని, 13 మంది ఆస్పత్రుల్లో మృత్యువుతో పోరాడుతున్నారని చెప్పింది. తాను బెంగాల్ ప్రజలకు "కాపలాదారు"ని అని చెప్పారు. బీజేపీ మత శక్తులు ప్రజల్ని విభజించడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. వక్ఫ్ చట్టాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో కేసు వేశామని, తాను బతికి ఉన్నంత వరకు బెంగాల్‌ను తాకనివ్వనని, తాను మత రాజకీయాలను అనుమతించనని మమతా బెనర్జీ అన్నారు. బీజేపీ ఒక నల్లిపురుగు లాంటిదని, వాటిని తొలగించే వరకు కొరుకుతాయని చెప్పారు. బెంగాల్ ఓటర్ల జాబితాలో ఎవరి పేర్లు తొలగించబడవని, ఎవరూ నిర్బంధ శిబిరాలకు వెళ్లరని ఆమె హామీ ఇచ్చారు.

## పాలన బలోపేతం.. సమన్వయంతో అభివృద్ధి

అమరావతి:జిల్లాల్లో పాలనను బలోపేతం చేయడం, సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించేందుకు పంచాయతీరాజ్ వ్యవస్థలకు పదునుపెట్టారు. డివిజన్ స్థాయిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించే శాఖలన్నింటినీ ఒకే పరిపాలన నియంత్రణలోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్(డీడీవో) కార్యాలయాల ద్వారా సమన్వయం చేసుకుని అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థంగా అమలు చేసేందుకు ప్రణాళికలు రూపొందించింది. గతంలో ఉన్న బ్లాక్ డెవలప్‌మెంట్ అధికారుల తరహాలో ఇప్పుడు డివిజన్ స్థాయిలో డీడీవో వ్యవస్థను తీసుకొచ్చింది. ఎంపీడీవోలకు పదోన్నతులు కల్పించడం ద్వారా నియమితులైన డీడీవోలు డివిజన్ స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలకు రథసారథులుగా నిలవనున్నారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పంచాయతీరాజ్ సంస్కరణలు తీసుకురావడంతో డీడీవోలకు విశేష అధికారాలు సంక్రమించాయి. జిల్లాలో కలెక్టరేట్ తర్వాత మినీ కలెక్టరేట్ స్థాయిలో బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. అభివృద్ధి కార్యక్రమాలకు చిరునామాగా డీడీవో కార్యాలయాలను చేసేందుకు గతంలో ఇచ్చిన డీడీవోల జాబ్‌చార్ట్‌కు సవరణలు చేసి సమగ్రంగా రూపొందించారు. ఆ మేరకు జీఓ నంబర్ 58 విడుదల చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలతో పవన్‌కల్యాణ్ పంచాయతీరాజ్ శాఖలో కీలక సంస్కరణలు ప్రారంభించారు. డివిజన్ స్థాయిలో ఉన్న డివిజనల్ పంచాయతీ ఆఫీసు(డీఎల్‌పీవో), డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్(ఏపీడీ), ఇతర శాఖలకు సంబంధించిన డివిజనల్ కార్యాలయాలను డీడీవో కార్యాలయాల సముదాయంలోకి మార్చాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గురువారం చిత్తూరు నుంచి పవన్‌కల్యాణ్ వర్చువల్‌గా రాష్ట్రవ్యాప్తంగా డీడీవో కార్యాలయాలను ప్రారంభించనున్నారు. పంచాయతీలకు సంబంధించి గ్రామ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్(జీపీడీపీ)లను డీడీవోలు రూపొందించి అమలు చేస్తారు. ఆర్థిక వనరులను సమకూర్చుకునేందుకు పన్నుల పెంపు, ఫీజు వసూలు తదితర వాటికి అనుమతిస్తారు. లేఅవుట్లు, బిల్డింగ్ రూల్స్‌కు సంబంధించి పర్యవేక్షణ చేస్తారు. నెలకు కనీసం మూడు గ్రామ పంచాయతీలను తనిఖీ చేయడంతో పాటు డివిజనల్ పంచాయతీ అధికారి(డీఎల్‌పీవో)పై పాలనాపరమైన అధికారాలు కలిగి ఉంటారు. డీఎల్‌పీవోల టూర్ డైరీలను సమీక్షిస్తారు. ఆయా డివిజన్లలో డీఎల్‌పీవో పోస్టులు ఖాళీగా ఉంటే ఆ బాధ్యతలన్నీ డీడీవోలు నిర్వహిస్తారు. గ్రామ పంచాయతీల్లో సుస్థిర అభివృద్ధి సూచికల పురోగతిని సమీక్షిస్తారు. పన్ను వసూళ్లపై సమీక్ష, శానిటేషన్, ఘనవ్యర్థాల నిర్వహణ, మెషినరీ ఉపయోగించడం, ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా తాగునీటిని వేసవిలో సరఫరా చేయడం, పంచాయతీల ఆస్తుల రక్షణ, కబ్జాలను తొలగించడం తదితర 16 రకాల అధికారాలను గ్రామపంచాయతీలపై డీడీవోలు కలిగి ఉంటారు. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి డ్వామా ఏపీడీలపై అధికారాలు కలిగి ఉంటారు. గ్రామ పంచాయతీల్లో ఉపాధి పనుల పర్యవేక్షణలో కీలకంగా వ్యవహరిస్తారు. అవకతవకలపై కలెక్టర్‌కు డీడీవోలు నివేదిస్తారు. సోషల్ ఆడిట్ సిబ్బందితో గ్రామాల్లో తనిఖీలు నిర్వహించడంతో పాటు స్వయం సహాయక సంఘాల ద్వారా స్వయం ఉపాధి కోసం సహకారం అందిస్తారు. గ్రామ, వార్డు సచివాలయాలకు సంబంధించి ఇప్పటికే ఆ శాఖ ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం నిర్వహిస్తారు. డివిజన్ స్థాయిలో ఎన్నికైన స్థానిక సంస్థల ప్రతినిధులకు, పంచాయతీరాజ్ సంస్థల సిబ్బందికి శిక్షణ ఇవ్వడం, శిక్షణ కోసం ఏపీహెచ్‌ఆర్‌డీఐ/ఏపీఎసఐఆర్‌డీ/ఈటీసీ తదితర సంస్థల సిబ్బందిని నియమించడం, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేయనున్నారు.



## సంస్థాన్ లో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్. - కాంగ్రెస్ పార్టీలో చేరిన సూరపల్లి వెంకటేష్

### స్థానిక సమరంలో బిఆర్ఎస్ పార్టీకి ఎదురీతే.!

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపూర్ మాజీ పాలకవర్గ సభ్యుడు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, రాచకొండ రాచప్ప సమితి ప్రధాన కార్యదర్శి, సూరపల్లి వెంకటేశం కు బిఆర్ఎస్- బిజెపి అలవెన్స్ లో భాగంగా 4వ వార్డు మెంబర్ గా అవకాశం కల్పించలేదని, మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అవకాశం కల్పించాలని తెలిపిన తన పై కుట్రతొ బిజెపికి అవకాశం ఇచ్చి నాపై కుట్రలు చేశారని ఆరోపిస్తూ. బిఆర్ఎస్ పార్టీ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ! కాంగ్రెస్ మండల నాయకులు ఉప్పల లింగస్వామి, జక్కిడి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సూరపల్లి వెంకటేశం, పొత్తుల తొ అసంపూర్తితో సూరపల్లి వెంకటేశం కాంగ్రెస్ లో చేరికతో బిఆర్ఎస్ పార్టీలో కలవరం మొదలైంది, స్థానిక సమరంలో బిఆర్ఎస్ పార్టీకి కోలుకోలేని దెబ్బగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు,ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుకుల బాలకృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుత్త ప్రేమ్ చందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, ఉప్పల కృష్ణ, మైనార్టీ నాయకులు ఎండి రైమ్ షరీఫ్, బొమ్మరం పోయినా రవి, యువజన నాయకులు ఉప్పల నాగరాజు, రఘు నాయక్, బల్గూరి శివ, బల్గూరి నవీన్, కొండ నవీన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# హిందూ దేవతల పట్ల అనుచితంగా మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన వనస్థలిపురం బిజెపి నాయకులు

**హిందూ సమాజానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి**

**బిజెపి సీనియర్ నేత జక్కిడి ప్రభాకర్ రెడ్డి డిమాండ్**



ఎల్బీనగర్ 3 డిసెంబర్: ముఖ్యమంత్రి హోదాలో ఉంటూ హిందూ దేవుళ్ళ మీద ఒక వర్గానికి కొమ్ము కాస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడం హిందూ సమాజం తీవ్రంగా ఖండిస్తుందని, హిందువులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని బిజెపి సీనియర్ నాయకులు జక్కిడి ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. వనస్థలిపురం డివిజన్ బిజెపి అధ్యక్షుడు కాటం క్రాంతి గౌడ్ ఆధ్వర్యంలో వనస్థలిపురం డివిజన్ పరిధిలోని రెడ్ వాటర్ ట్యాంక్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కౌన్సిల్ మెంబర్ చిట్టిప్రోలు రవి కుమార్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఇప్పటికే జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం మత్తులోనే ఉండి, ఎంఐఎం దోస్తీని మర్చిపోలేక పోతున్నాడని, రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికల వేల హిందూ దేవతలను కించపరుస్తూ మాట్లాడటం ఏ ఒక్క హిందువు కూడా జీర్ణించు కోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నూతి శ్రీనివాసరావు , సీనియర్ నాయకులు నాయిని శ్రీకాంత్ రెడ్డి , డివిజన్ ప్రధాన కార్యదర్శులు ఆది నరసింహారావు, అరుణ్ జోగి, చీలా రోజా, ఉపాధ్యక్షులు దాసోజు దయాకర్ చారి, వెంకటేష్ స్వామి, కార్యదర్శి పోరెడ్డి రామిరెడ్డి , ట్రెజరర్ అశోక్ కుమార్ వాగ్మో డు, సీనియర్ నాయకులు జాలాది రాజేష్ బాబు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షులు కుంచా అనిల్, మహిళా మోర్చా అధ్యక్షురాలు అల్లంపల్లి మాధవి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు దేప శ్రీనివాస్ రెడ్డి, ఎస్టీ మోర్చా అధ్యక్షులు చందర్ పవర్, యువ మోర్చా అధ్యక్షులు నీళ్ల హరి చరణ్ గౌడ్, సీనియర్ నాయకులు వీర స్వామిగౌడ్, ఓబీసీ మోర్చా మాజీ అధ్యక్షులు అలువాల మధుకర్ గౌడ్, సీనియర్ నాయకులు భగీరథ, మహిళా మోర్చా నాయకురాలు సవిత, సదాలక్ష్మి, నీరజ, పద్మ, రాధిక, రాజేశ్వరరావు, సాయి, రాజు. తదితరులు పాల్గొనారు.

# సమస్యలు పరిష్కరించక పోతే పోరాటం తీవ్రతరం చేస్తాం.....

**చలో హైదరాబాద్ కు రంగారెడ్డి జిల్లా నుండి భారీగా తరలిన జర్నలిస్టులు....**

**వందాలాదిగా తరలి వచ్చి విజయవంతం చేసిన జర్నలిస్టులకు ధన్యవాదములు తెలిపిన కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, సలీమ్, సత్యనారాయణ....**




శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : ప్రభుత్వం దిగివచ్చే వరకు ఉద్యమిస్తామని రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీం పాషా, కార్యదర్శిసత్యనారాయణ లు అన్నారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో బుధవారం జరిగిన మహాధర్నా గ్రాండ్ సక్సెస్ అయిందని అన్నారు.జిల్లా వ్యాప్తంగా వందలాది మంది జర్నలిస్టులు హాజరయ్యారు.రంగారెడ్డి జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలివచ్చి ప్రభుత్వం వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా జిల్లా కార్యదర్శి మేకల సత్యనారాయణ తదితరుల ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి, చేవెళ్ల, షాద్ నగర్, ఎల్బీనగర్ మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం అని ఇన్నాళ్లు వేచి చూసామని సమస్యలు పరిష్కరించకపోతే పోరుబాటనే ఎంచుకుంటామన్నారు. నూతనంగా జర్నలిస్టులకు అక్రీడేషన్లు, హెల్త్ కార్డులు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, వృత్తి కమిటీలు నియమించాలని చిన్న మధ్యతరగతి పత్రికలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# సీఎం దిష్టిబొమ్మ దహనం





మందమర్రి డిసెంబర్ 3: వార్త మిర్రర్ ప్రతినిధి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. బుధవారం పట్టణంలోని కోల్ బెల్ట్ రహదారిపై దిష్టిబొమ్మ దహన%శ్% చేసి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్, ఎస్సీ మోర్చా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రోడ్డ మోహన్ లు మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓటు బ్యాంకు రాజకీయాల కోసం హిందూ సమాజంపై అనుచిత వ్యాఖ్యలతో దాడి చేయడం తెలంగాణ ప్రజల దురదృష్టమని, ఆలోచన లేని ముఖ్యమంత్రిని ఎన్నుకున్నం దుకు రాష్ట్ర ప్రజలు సిగ్గు పడుతున్నారు. హిందూ కుటుంబంలో జన్మించి హిందూ దేవుళ్లను అవమానపరిచే విధంగా మాట్లాడడం హిందూ సమాజం పై దాడి చేయడమే కాకుండా హిందువుల మనోభావాలను దెబ్బ తీశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సం,,ల కాలంలో అనేక హిందూ దేవాలయాలపై దాడులు జరిగితే కనీసం స్పందించని ముఖ్యమంత్రి ఎవరి మెప్పు కోసం పనిచేస్తున్నారో స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సీఎం తన పద్ధతిని మార్చుకోకపోతే బీజేపీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు డివి దీక్షితులు, పట్టణ ఉపాధ్యక్షులు శనిగారపు శ్రీనివాస్, తుపాకుల శ్రీనివాస్, గాదె రాములు, దుర్గం సత్యంబాబు, పోషంపెల్లి శేఖర్, కొంతం రాజు, జక్కుల మహేష్, అల్లంల నగేష్, పోషంపెల్లి శ్యాంసుందర్, శ్రీనివాస్, ప్రవీణ్,తిరుపతి లు పాల్గొన్నారు.

# కోరుట్ల పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం.





కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, డిసెంబర్ 3

హిందు దేవి దేవతలా పైన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది, ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్ చెట్లపెల్లి సాగర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న జరిగిన కొత్త గూడెం బహిరంగ సభలో హిందు దేవుళ్ళను కించపర్చి మాట్లాడటం సిగ్గుచేటు అని హిందువులకు వెంటనె బేషరతుగా క్షమాపణ చెప్పాలి అని మరియు ఇలాంటి వాక్యాలు చేస్తే ఉరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సూదవేని మహేష్ తిరుమల వాసు పోతుగంటి శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ మడవేని నరేష్ ఉపాధ్యక్షులు తోట రాజేశం ముల్క ఆంజనేయులు మైధాం సత్యనారాయణ, ఏం ఎస్ అక్మల్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాడిగే మహేష్ బీజేవైఎం అధ్యక్షులు కళల సాయి చందు పట్టణ ప్రధాన కార్యదర్శి గోనెల రాజశేఖర్ తదెలా ప్రశాంత్ ఆకుల ఆనంద్ పంబల్ల అజయ్ ప్రేమ మరియు బీజేపీ బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల నినాదాలతో దద్దరిల్లిన నగరం....







శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : జర్నలిస్ట్ నినాదాలతో హైదరాబాద్ మహా నగరం దద్దరిల్లింది. సమస్యల పరిష్కారం కోరుతూ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ పిలుపుకు మంచి స్పందన వచ్చింది. రంగారెడ్డి జిల్లా నుండి పెద్ద ఎత్తున జర్నలిస్టులు నియోజకవర్గాల నుండి భారీ సంఖ్యలో ర్యాలీగా తరలివచ్చారు. జిల్లా తో పాటుగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ కార్ల ర్యాలీతో మాసబ్ ట్యాంక్ లోని సమాచార కమిషనర్ కార్యాలయానికి చేరుకున్నారు...ఈ సందర్బంగా పెద్ద ఎత్తున జర్నలిస్టులకు వారు ధన్యవాదములు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా సానుకుల నిర్ణయం తీసుకుంటుందన్న ఆశభావం వ్యక్తం చేశారు.



## బీఆర్ఎస్ లో చేరికలు

### - మాజీ జడ్పిటిసి దశరథ్ నాయక్

కల్వకుర్తి కడ్తాల్ డిసెంబర్ 3 కడ్తాల్ మండలంలోని ముద్వేన్ గ్రామానికి చెందిన మరమోనీ రమేష్ గానుగుమర్ల తండాకి చెందిన నేనవత్ కిషన్ బిజెపి పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులను కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మల్లి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కెసిఆర్ ద్వారానే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వివిధ పార్టీలను వీడి బి ఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్ నాయకులు రాఘవరెడ్డి గోపాల్ పర్వతాలు రాజు శంకర్ పాండు శ్రీకాంత్ అంజి శ్రీను రవీందర్ పవన్ సాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు





# గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా”

**- రాంరెడ్డిపల్లి సర్పంచ్ గా ఓర్సు అలివేల,ఉప సర్పంచ్గా గోవిందు శ్రీశైలం ఏకగ్రీవ ఎంపిక**

**- అభినందించిన ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి**

కల్వకుర్తి, ఊర్కొండ డిసెంబర్ 3 వార్త మిర్రర్ ప్రతినిధి:- రా0 రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ గా ఓర్సు అలివేల, ఉప సర్పంచ్గా గోవిందు శ్రీశైలం గ్రామ ప్రజల చేత ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. గ్రామ సమైక్యతతో తీసుకున్న ఈ నిర్ణయం గ్రామంలో పండగ వాతావరణాన్ని నెలకొలిపింది.గ్రామ0లో గతంలో చేపట్టిన సేవా కార్యక్రమాలు, ప్రజలతో నైతిక సంబంధాలు, గ్రామ సమస్యలను పరిష్కరించడంలో చూపిన చొరవను దృష్టిలో ఉంచుకొని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్టు తెలిపారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి దేవాలయం ప్రాంగణంలో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఘనంగా శాలువతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..“గ్రామ అభివృద్ధి అంటే కేవలం మాటలు కాదు. నిజమైన సేవాభావం, క్రమబద్ధత, పారదర్శకత అవసరం ఈ గ్రామం ఇప్పటి వరకు చూపించిన ఐక్యత అభివృద్ధికి బలమైన పునాది. అలి వేల, శ్రీశైలం నాయకత్వంలో రా0రెడ్డి పల్లి మరింత అభివృద్ధి దిశగా నడుస్తుందని అన్నారు.

# అక్రమ నిర్మాణాలను సీజ్ చేసిన అధికారులు....




మియాపూర్ వార్త మిర్రర్ : 44 సర్వే నెంబర్ మక్త మహబూబ్ పేట్ లో పర్మిషన్ లేకుండా ఐదు అంతస్తుల బిల్డింగ్ లు కడుతున్న రెండు బిల్డింగులు జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేయడాన్ని కాలనీవాసులు వాసులు అభి నందిస్తున్నామన్నారు. ఇంకా అనేక బిల్డింగులు నిర్మాణం లో ఉన్నందున పర్మిషన్ లేకుండా కట్టే బిల్లింగ్ లను తక్షణమే సీజ్ చేయాలని వారిని కోరుతూ హైకోర్టు 44 సర్వే నెంబర్లు పై డివిజన్ బెంచ్ ఎలాంటి నిర్మాణాలు చేపవద్దని ఆర్డర్ ఉన్నప్పటికీ అక్రమ దారులు ఎలాంటి అనుమతులు లేకుండా ఐదు ఫ్లోర్లు ఆరు ఫ్లోర్లు 100 గజాల్లో ఏడు ఫ్లోర్లు కూడా నిర్మిస్తూ నాణ్యత లేని బిల్డింగులు కడుతూ తక్కువ ధరకు అమ్మి ప్రజలను మోసం చేస్తున్నారు కాబట్టి కన్స్ట్రక్షన్ లో ఉన్న మిగతా బిల్డింగులు కూడా సీజ్ చేయవలసిందిగా అక్కడి కాలనీవాసులు ఉన్నత అధికారులను వారు కోరారు.



## వీధి కుక్కల దాడిలో గాయపడిన బాలుడి ని నిపరామర్శించిన బి ఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, జగదీష్ యాదవ్

**బాలుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన డివిజన్ అధ్యక్షుడు జిఎంఆర్**

ఎల్బీనగర్,3 డిసెంబర్ :ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు మన్సురాబాద్ బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కడి మల్లారెడ్డి, మాజీ అధ్యక్షుడు పోచబోయిన జగదీష్ యాదవ్ లు వీధి కుక్కల దాడిలో గాయపడిన బాలుడిని నిలోఫర్ హాస్పిటల్ కి వెళ్లి పరమర్శించారు. బాధితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జెక్కిడి మల్లారెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ నిర్లక్ష్య పాలన కారణంగానే గ్రేటర్ హైదరాబాద్ లో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని గుర్తు చేశారు.




## పర్మినెంట్ రూమును తొలగించాలని 2వ రోజు మహిళలు నిరసన

దేవరకొండ డిసెంబర్ 03 వార్త మిర్రర్ :

దేవరకొండ పట్టణంలోని మున్సిపాలిటీ పరిధి డిండి రోడ్లో ఇటీవల శ్రీహన్సీ వైన్స్ ఏర్పాటు చేశారు. దీని వెంట పర్మెంటు రూము ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తుండగా శ్రీ సాయి కాలనీ మహిళలు బుధవారం కూడా అడ్డుకున్నారు. మున్సిపాలిటీ ఎలాంటి పర్మిషన్ లేకున్నప్పటికీ పర్మనెంట్ రూమును ఎలా ఏర్పాటు చేస్తారని మహిళలు ప్రశ్నించారు. ఈ చుట్టూ ప్రాంతాల్లో విద్యార్థులు కళాశాలలకు వెళ్తారని తాము బయటికి వెళ్లాలంటే భయాందోళనకు గురవుతారని మహిళలు అన్నారు తక్షణమే అధికారులు పర్మిట్ రూమును ఏర్పాటు చేయకుండా చర్యలు చేపట్టాలని వారు తెలిపారు.



## నజీమ్ ఖురేషికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన - స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన, యువ వ్యాపారవేత్త నజీమ్ ఖురేషి జన్మదినం సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్నేహానికి కుల,మతాలకు అతీతంగా కలిసి సమన్వయంతో నడుచుకోవడమే స్నేహం అని తెలిపారు, ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త ఢిల్లీ వెంకటేష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్ తదితరులు నజీమ్ ఖురేసీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,




## శ్రీకాంతచారికి నివాళులర్పించిన ఆర్ఎస్వి నాయకులు...

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 03

తెలంగాణ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతచారి ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసిందని టిఆర్ఎస్వి నాయకులు ఊదరి రాకేష్ అని అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా బస్టాండ్ ఆవరణలోని ఆయన ఫొటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,శ్రీకాంతచారి తన ప్రాణాలను తెలంగాణ ఉద్యమం కోసం అర్పించారని . ఆయన బలిదానం, తెలంగాణ ప్రజల కోసం ఆయన చేసిన పోరాటం ఎప్పటికీ మరవలేనిదిగా నిలుస్తుందని ఆయన ఆత్మధైర్యం, ఆయన ప్రాణత్యాగం తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్వి నాయకులు గంగాదేవి శివ,హరిసుందర్, మహేష్,అత్తు,చింటూ,సమీర్, తదితరులు పాల్గొన్నారు...



## మన దేశంలో జీతాల సగటు ఏ రాష్ట్రంలో ఎలా ఉంది? నంబర్ 1 నుంచి నంబర్ 17 వరకు లిస్ట్ ఇదే..

గ్రూప్ చైర్మన్ హర్ష్ గోయెంకా భారతదేశంలోని రాష్ట్రాలవారీగా సగటు నెలవారీ జీతాలను వెల్లడించారు. ఫోర్బ్స్ అడ్వైజర్ ఇండియా డేటా ప్రకారం, ఢిల్లీ సగటు జీతంలో అగ్రస్థానంలో ఉండగా, బీహార్ చివరి స్థానంలో ఉంది. 2025 నాటికి భారతదేశ సగటు ఆదాయం రూ.28,000కు చేరుకుంటుందని అంచనా.మన దేశంలో ఏ రాష్ట్రంలో సగటున ఎంత జీతం ఉంది అనే లెక్కలను %ౠ+% గ్రూప్ చైర్మన్ హర్ష్ గోయెంకా వెల్లడించారు. సోషల్ మీడియాలో ఆయన చేసిన ఓ పోస్ట్ తీవ్ర చర్చకు దారితీసింది. రాష్ట్రాల వారీగా సగటు నెలవారీ జీతాలపై డేటాను పంచుకుంటూ.. ప్రతి భారతీయుడి, ముఖ్యంగా అట్టడుగున ఉన్నవారి ఆదాయాలు పెరిగినప్పుడే భారతదేశం సంపన్నంగా మారుతుందని ఆయన అన్నారు.హర్ష్ గోయెంకా పంచుకున్న ఫోర్బ్స్ అడ్వైజర్ ఇండియా తాజా డేటా ప్రకారం.. భారతదేశ సగటు నెలవారీ ఆదాయం 2025 నాటికి రూ.28,000కు చేరుకుంటుందని అంచనా. అయితే రాష్ట్రాలలో దేశ రాజధాని ఢిల్లీ సగటు నెలవారీ జీతం రూ.35,000తో అగ్రస్థానంలో ఉంది. నెలకు రూ.33,000 సగటు జీతంతో కర్ణాటక రెండవ స్థానంలో ఉంది. బెంగళూరులోని ఐటీ రంగం, స్టార్టప్ హబ్, టెక్ కంపెనీలు సమృద్ధిగా ఉండటం వల్ల అద్భుతమైన ఉపాధి అవకాశాలు, అధిక జీతాలు లభించాయి.

# కార్మికులకు ఆదర్శంగా నిలిచిన నూతన కార్మిక చట్టాలు

### -బిఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య -

మందమర్రి, డిసెంబర్ 3: వార్త మిర్రర్ ప్రతినిధి

నూతన కార్మిక చట్టాలు దేశంలోని 40 కోట్ల కార్మికులకు ఆదర్శవంతమైన, చారిత్రాత్మకమైన చట్టాలు అని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి సత్తయ్య అన్నారు. పట్టణ ప్రెస్ క్లబ్ లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 49 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా సవరించిందని, కార్మిక హక్కుల పరిరక్షణ, సంస్థల సంరక్షణ, పరిశ్రమల ప్రగతి, దేశ అభివృద్ధి, నిర్మాణాత్మకమైన పారదర్శకత కలిగిన ఆదర్శవంతమైన ఈ చారిత్రాత్మకమైన చట్టాలను బిఎంఎస్ స్వాగతిస్తుందని తెలిపారు. 1930,1950 సంవత్సరాల కాలంలోని పాత చట్టాలను మార్పు చేసిన చట్టాలను పూర్తిగా ఆధునిక, పారదర్శక, ఏకీకృత, కార్మిక-కేంద్ర వ్యవస్థను తీసుకువస్తున్నాయని తెలిపారు. 14 జాతీయ కార్మిక సంస్థల వేదిక అయిన కన్సన్ట్, సంస్కరణలను వికసిత భారత్ 2047 లక్ష్యానికి దారితీసే చారిత్రాత్మక అడుగుగా అభివర్ణిస్తోందని వివరించారు.అసంఘటిత, వలస, గిగ్, ప్లాట్ ఫారమ్, అనధికార రంగాలు దాదాపు 40 కోట్ల మంది కార్మికులు తొలిసారిగా చట్టబద్ధమైన సామాజిక భద్రత వ్యవస్థలోకి రావడం, నూతన చట్టాలను అత్యంత కీలకమైన ప్రయోజనమన్నారు. ఈ చట్టాలతో ఏసిక్ తరహా ఆరోగ్య సేవలు, పింఛన్-లింక్డ్ ప్రయోజనాలు, ప్రసూతి రక్షణ, వికలాంగుల సహాయం, సంక్షేమ పథకాల పోర్టబిలిటీ వంటి సేవలు ఇప్పుడు అందుబాటులోకి రానున్నాయని, ప్రతి కార్మికుడికి ఫార్మల్ అపాయింట్ లెటర్ తప్పనిసరి కావడం, అలాగే జాతీయ కనీస వేతనం కంటే తక్కువ వేతనం దేశంలో ఎక్కడ అమలు చేయకూడదనే నిబంధన వల్ల అనౌపచారిక ఒప్పందాలు, అన్యాయ కత్తిరింపులు, సేవా రికార్డులు వంటి



దోపిడీలు తగ్గిపోతాయని తెలిపారు. డిజిటల్ వేతన వ్యవస్థలు పారదర్శకత, బాధ్యతను పెంచుతామన్నారు. కార్మిక భద్రత, వ్యావసాయిక ఆరోగ్యం, భద్రత కమిటీలు, సాంకేతికత ఆధారిత తనిఖీలు, మహిళల కార్మికుల భద్రత వంటి అంశాలపై కోడ్లు తీసుకొచ్చిన మెరుగుదలలు అంతర్జాతీయ ప్రమాణాలకు తగినవని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, యాజమాన్య సంస్థలు, కార్మిక సంఘాలు, నిపుణులతో జరిగిన విస్తృత సంప్రదింపుల ఫలితమని,కొన్ని రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేసే కార్మిక సంఘాలు కార్మికుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సంఘం కేంద్ర ఉపాధ్యక్షుడు కారంపూడి శ్రీనివాసరాజు, ఏరియా ఉపాధ్యక్షుడు దొనికెల రమేష్, ఏరియా ఉపాధ్యక్షులు, ఏరియా కార్యదర్శి గుర్రం ప్రదీప్ కుమార్, నాయకులు జోగుల ఉదయ్ కుమార్, వైద్య శ్రీనివాస్, మోత్కూరి దేవేందర్ లు పాల్గొన్నారు.

# హత్య కేసు మిస్టరీని ఛేదించిన ఓయూ పోలీసులు..

### ...ముగ్గురు నిందితుల అరెస్టు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 3....

తార్నాక డివిజన్ పరిధిలోని ఎర్రకుంట చెరువు వద్ద కలకలం రేపిన డెడ్ బాడీ మిస్టరీని ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు ఛేధించారు. హత్య చేసిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన రాడు, ఒక కత్తి, మృతదేహాన్ని తరలించేందుకు ఉపయోగించిన బొలెరో వాహనంతో పాటు రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈస్ట్ జోన్ డిసిపి డాక్టర్ బాలస్వామి,అడిషనల్ డీసీపీ నరసయ్య, ఓయూ ఏసిపి జగన్, సిఐ అప్పల నాయుడు, డిఐ రవికుమార్ తో కలసి వివరాలను వెల్లడించారు.సికింద్రాబాద్ చిలకలగూడ లో నివాసముండే షేక్ గౌస్ (43) రాంనగర్ ఫిష్ మార్కెట్లో చేపల వ్యాపారం చేస్తుంటాడు. అదే చిలకలగూడ ప్రాంతానికి చెందిన సయ్యద్ షోయబ్(32) కారు డ్రైవర్ గా పని చేస్తున్నాడు. వీరు ఇద్దరు కలిసి నగరంలోని వివిధ ప్రాంతాలలో చేపలు సరఫరా చేస్తుంటారు. అయితే తమ వ్యాపారంలో తీవ్ర నష్టాలు రావడంతో పాటు కుటుంబ సమస్యలు అధికమయ్యాయి. ఇదే క్రమంలో వీరికి దూల్పేట్ కు చెందిన మాగుసింగ్ (58) తో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో మాగుసింగ్ తన బ్లాక్ మ్యాజిక్ ద్వారా మీ వ్యాపారంలో లాభాలు వచ్చేలా చేస్తానని, మీ కుటుంబ సభ్యుల ఆరోగ్య సమస్యలు కూడా చక్కదిస్తానని నమ్మబలికాడు. మాగుసింగ్ మాటలు నమ్మిన షేక్ గౌస్, సయ్యద్ షోయాబ్ ఆయనతో బ్లాక్ మ్యాజిక్ చేయించుకునేందుకు అంగీకరించి అతను అడిగిన వెంటనే డబ్బులు ఇస్తూ పోయారు. ఇలా మాకు సింగ్ వారి నుంచి సుమారు రూ. 15 లక్షలు వసూలు చేశాడు. అయితే బ్లాక్ మ్యాజిక్ ద్వారా తమకు తమ వ్యాపారంలో లాభాలు రాకపోగా తీవ్రంగా నష్టాలు వచ్చాయి. బ్లాక్ మ్యాజిక్ వల్ల తమకు ఎలాంటి లాభం జరగకపోవడంతో వారుమాగుసింగ్ ను కలిసి నిలదీశారు. దీంతో అతడు మరిన్ని డబ్బులు ఇవ్వాలని లేకుంటే మీకు బ్లాక్ మ్యాజిక్ చేసి మరింత నష్టం కలిగిస్తానని బెదిరించాడు. దీంతోపాటు షేక్ గౌస్ భార్యకు వేరే వాళ్ళతో అక్రమ సంబంధాలు ఉన్నాయని పుకార్లు పుట్టించాడు. ఇదిలా ఉండగా సయ్యద్ షోయాబ్ కూతురు కూడా అనారోగ్యంతో చనిపోయింది. తన కూతురు మాగుసింగ్ బ్లాక్ మ్యాజిక్ చేయడం వల్ల చనిపోయిందని అనుమానం పెంచుకున్నాడు. దీంతో ఇద్దరు కలిసి మాగూసింగ్ ను చంపేయాలని




నిర్ణయించుకున్నారు. తమ ప్లాన్ లో భాగంగా సయ్యద్ షోయబ్ ఈనెల 1న దూల్పేట వెళ్ళి మాగు సింగ్ ను కలిసి బ్లాక్ మ్యాజిక్ చేయాలని అతన్ని తన హోండా యాక్టివా వాహనంపై చిలకలగూడకు తీసుకొచ్చాడు. మాగు సింగ్ రాగానే సయ్యద్ గౌస్ అతని తలపై ఇనుపరాడ్డు తో గట్టిగా కొట్టాడు. దీంతో అతడు తీవ్ర రక్తస్రావంతో కింద పడిపోయాడు. వెంటనే మాగు సింగ్ ను అప్పటికే సిద్ధం చేసి పెట్టిన జైలో వాహనంలో వీరిద్దరితోపాటు చినుకులు కూడా ప్రాంతానికి చెందిన మమ్మద్ (20) కలిసి కార్ లో ఎక్కించుకుని తార్నాక ఎర్రకుంట చెరువు ప్రాంతానికి వచ్చారు. క్రమంలోని షేక్ గౌస్ తన వద్ద ఉన్న కత్తితో మాగుసింగ్ గొంతు కోసి హత్య చేశాడు. అనంతరం డెడ్ బాడీని నగర శివారులోని నిర్జీవ ప్రాంతంలో పడేసేందుకు ప్రయత్నించగా రోడ్డుపై తీవ్రమైన ట్రాఫిక్ ఉండటంతో భయపడి తిరిగి వెనక్కు వచ్చి డెడ్ బాడీని తార్నాక పరిధిలోని ఎర్రకుంట చెరువు వద్ద గల చెత్త కుప్పలో పడేసి పారిపోయారు. స్థానికుల సమాచారంతో డెడ్ బాడీని గాంధీ మార్చి తరలించిన పోలీసులు మృతుడి వద్ద లభించిన సెల్ ఫోన్ ఆధారంగా అతడు దూల్పేట్ కి చెందిన మాగు సింగు గా గుర్తించి దర్యాప్తు చేపట్టారు. ఆ మార్గంలో ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించిన పోలీసులు మాగుసింగ్ ను హత్య చేసిన షేక్ గౌస్, అతని అల్లుడు సయ్యద్ సోయాబ్ , వాహనంలో డెడ్ బాడీని తరలించేందుకు సహకరించిన మహమ్మద్ ఇలియాస్ ను పోలీసులు అరెస్టు చేశారు. కాగా నిందితుడు షేక్ గౌస్ పై బంజారాహిల్స్ మైలార్ దేవరాపల్లి స్టేషన్ లలో చోరీ కేసులు ఉన్నట్లు తెలిపారు మూఢనమ్మకాలకు నమ్మకూడదని, ఎవరైనా బ్లాక్ మ్యాజిక్ వంటి మాటలతో మోసాలు చేసే వారు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

# ఘనంగా శ్రీ హనుమత్ వ్రతం







మందమర్రి, డిసెంబర్ 3: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణం లోని పాలచెట్టు ప్రాంతంలోని పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ హనుమత్ వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. బుధవారం ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆలయ పూజారులు నర్సింహాశాస్త్రి, కృష్ణకాంతాచార్యులు, రమణచార్యులు ముందుగా ఆంజనేయ స్వామి వారికి సుప్రభాత సేవ, ఫల పంచామృత అభిషేకం నిర్వహించిన అనంతరం మంత్రోచ్ఛరణలతో శ్రీ హనుమత్ వ్రతం ఆచరించారు. సామూహిక వ్రతంలో వంద మంది దంపతులు భక్తి శ్రద్ధలతో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి కృష్ణకాంతాచార్యులు మాట్లాడుతూ పవిత్ర మార్గశిర శుద్ధ త్రయోదశి రోజున ఆంజనేయ స్వామి వారు లంకా పట్టణంలో సీతాదేవిని దర్శించి శ్రీరామ కార్యానికి విజయాన్ని సాధించారని, అందుకే ఈ రోజున వ్రతం ఆచరించిన వారికి కార్యసిద్ధి విజయం లభిస్తాయని సీతమ్మవారు వరమొసగిందని తెలిపారు. పురాణాల ప్రకారం ఈ వ్రతాన్ని శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, ధర్మరాజు, ద్రౌపతి వంటి మహనీయులు ఈ వ్రతాన్ని ఆచరించి కష్టాల నుండి విముక్తి పొంది విజయాన్ని సాధించారని ఆయన గుర్తు చేశారు. శ్రీ హనుమత్ వ్రతం ఆచరించిన వారికి సకల కార్యాలలో విజయం వరిస్తుందని, ధైర్యం ఆత్మవిశ్వాసం ఆరోగ్య ప్రాప్తి కలుగుతుందని, శని నవగ్రహ దోషాల నివారణ, భయం ఆందోళనల వంటివి తొలగిపోతాయన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. పట్టణంలో మొట్ట మొదటి సారిగా నిర్వహించిన శ్రీ హనుమత్ వ్రతంలో పాల్గొని దేవత మూర్తులను దర్శించు కునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్త జన సందోహంగా మారింది. ఈ కార్యక్రమంలో శంకర్ రావు, నలువాల సమ్మయ్య, సిద్ధం అంజయ్య, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# లో శ్రీకాంతాచారి విగ్రహం ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 3:అంబర్పేట్ నియోజకవర్గంలో ప్రత్యేక రాష్ట్రం తెలంగాణ కోసం అమరుడైనశ్రీకాంత్ ఆచారి విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే కాల్లేరు వెంకటేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ నర్సయ్య, ఏసీపీ లు హరీష్ కుమార్, అంబర్పేట్ సిఐకిరణ్ కుమార్ పాల్గొన్నారు. తెలంగాణ సాధనలో తొలి అమరుడైన కా సోజు శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా అంబర్పేట్ నియోజకవర్గ శ్రీ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు గొట్టాల వినోద్ కుమార్ చారి ప్రధాన కార్యదర్శి పోలోజు వేణుగోపాల చారి కోశాధికారి పుల్లంగుల కృష్ణమాచారి, ముఖ్య సలహాదార్లు పడకండి అంజయ్య చారి, శ్రీరామదాసు సంజీవ చారి, మేడ్చల్ సంపత్ కుమార్ చారి, ఎల్లయ్య చారి, అంబర్పేట్ నియోజకవర్గ విశ్వకర్మ సంఘం చైర్మన్ భాస్కరా చారి పాల్గొని మాట్లాడుతూఅమరవీరునికి నివాళులర్పించడానికి ఇప్పటివరకు వేరే చోట విగ్రహం వద్దకు వెళ్లే వారమని, కానీ అంబర్పేట్ లో ఏర్పాటు చేయడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జైన్ కుమార్ చారి, జి కృష్ణ చారి, శ్రీరామా చారి, ఉపాధ్యక్షులు గోపాల్ చారి వేణు చారి, రాజు చారి, శ్రీనివాస్ చారి, సురేష్ చారి, దామోదర్ చారి, శ్రీనివాస్ చారి, వేణు చారి, రాము చారి, లక్ష్మణ్ చారి, యాదగిరి చారి, అంబర్పేట్ నియోజకవర్గ డివిజన్ సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

